కవిత్వం

# ఆకాశయానం

ముకుంద రామారావు



# ఆకాశయానం

ముకుంద రామారావు

**AKASHAYANAM**

*by* **Mukunda Rama Rao**
1-7-23/1, Street No. 8, Near ISI,
Habsiguda, Hyderabad - 500007.
Phone : 040-27178673
Mobile : 9908347273
E-mail : mukundaramarao@hotmail.com

© with the Poet



| | | |
|---|---|---|
| First Edition | : | November 2014 |
| Cover Painting | : | Smt. Shivaraju Subbalaxmi<br>(Srimati Bucchibabu) |
| Cover Design | : | Ramanajeevi |
| DTP | : | Aravind |
| For *Copies* | *:* | Vishalandra Publishing House<br>Bank Street, Hyderabad.<br><br>Navodaya Book House<br>Kachiguda Cross Roads, Hyderabad.<br><br>Palapitta Books<br>Baghlingampalli, Hyderabad. |
| Printing at | : | Charita Impressions<br>Azamabad, Hyderabad.<br>Ph : 040-27678400 |
| Price | : | **Rs. 60/-** |

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మనస్సు | 1 |
| 2. | నా ధన్యవాదాలు నన్ను విముక్తున్ని చేస్తాయా? | 2 |
| 3. | దిద్దుకుంటూనే ఉన్నా... | 4 |
| 4. | నీడనై... | 5 |
| 5. | నయగరా | 6 |
| 6. | నిద్రపోని ఒక రాత్రి | 8 |
| 7. | సముద్రం | 10 |
| 8. | కవిత్వ సుగంధం | 11 |
| 9. | నీది నాదని | 12 |
| 10. | అన్యోన్యం | 13 |
| 11. | వర్షం చీకటి | 14 |
| 12. | సూత్రధారి తీవ్రవాది ఒకడేనా? | 16 |
| 13. | అద్దం | 18 |
| 14. | సంతానరాత్రి | 19 |
| 15. | పోగొట్టుకున్నవే ఎక్కువ | 20 |
| 16. | ఉనికి | 22 |
| 17. | బయటపడే వరకూ... | 23 |
| 18. | పిల్లలు పూలు | 24 |
| 19. | తానే | 25 |
| 20. | మరణానికి ముందు మరణాలు | 26 |
| 21. | ఆకాశయానం | 28 |

22. నిశ్శబ్దానికి అటు ఇటు 30
23. 2 = 1 32
24. పదాలు 33
25. పుస్తకాలు 34
26. నేను నేనైన నేను 36
27. ఖైదీ 37
28. నా పద్యం 38
29. జీవితం పుస్తకం 40
30. ఎప్పటికీ 41
31. పాతింట్లో ఒంటరి ముసలాయన 42
32. వర్షం 43
33. ఓదార్పు ఒడి 44
34. కవులు 46
35. వెలుగు పువ్వు విచ్చుకున్నాక... 47
36. తీరం తీరమంతా... 48
37. నిద్రరాని ఒక రాత్రి 50
38. కొన్ని విత్తనాలు 52
39. ఒక నోరు – ఒక చెవి – అరచేతిలో అద్దం – ఫోను 54
40. చలదృశ్యాలు 58
41. ప్రవాస యాత్రికుడు 60
42. వారధి 61
స్వీయ పరిచయం 62

# మనస్సు

ఆ సరస్సులో ఎంతయినా ఈదొచ్చు
కొవ్వొత్తిలా కాలుతూ వెలగొచ్చు
రాకపోకలు శ్వాసలా సాగించొచ్చు
చెట్టు చుట్టూ ఆకులా రాలొచ్చు
కుంచెలా దేన్నైనా అందగా చిత్రించొచ్చు

శూన్యాన్ని సముద్రాన్ని
ఆకాశాన్ని అనంతాన్ని
దేన్నైనా ఇమడ్చొచ్చు
పక్కపక్కనే
నన్ను

ఎంత అద్భుతమో
ఈ మనస్సు

# నా ధన్యవాదాలు నన్ను విముక్తున్ని చేస్తాయా?

కత్తి పండును కోసినట్టు
తన దారిని తాను చీల్చుకుంటూ పోతోంది
నది

దాహం తీరని సముద్రం
అవినీతిలా నదుల్ని మింగుతోంది

కనబడని తన రెండో మోహాన్ని
సముద్రంలో వెతుకుతూనే ఉన్నాడు చంద్రుడు

ఎంత దుర్మార్గంగా వాడినా
నీరు గాయపడడం లేదు
నవ్వుతుందో ఏడస్తుందో కూడా తెలియడం లేదు

ఎవరూలేని ఇంట్లో కూడా
సూర్యకాంతి ప్రసరిస్తోంది
వెలుగు నామీద పడి
నీడగా నా చిత్రాన్ని గీస్తోంది

తనను పెంచి పోషిస్తున్న వారిని
పత్రాలతోను పూలతోను పండ్లతోను
పూజిస్తూనే ఉంది చెట్టు

పక్షులు వాలడానికి వీలుగా
చెట్లు పైపైకి లేస్తూనే ఉన్నాయి

ఎన్ని పూల పుట్టిన రోజో ఈ రోజు

రోజంతా పూలని కొండల్ని చూస్తూ
నేను మేఘాలమీద ఉన్నట్టుంది
మేఘాల్లా నా యాత్ర కూడా ఒక జీవితం
కొట్టుకుపోయిన మేఘాలు తిరిగొస్తాయా
మేఘాల నదిలో ఈదగలనా

నన్ను చూసి
ఆకాశం అరుస్తోంది మెరుస్తోంది
దిగువన నాకు అంతా అర్థమయిందనుకుంటోంది

అంత ప్రచండ వర్షాన్ని భూమి తాగేస్తోంది
అరవకుండా రాళ్లమీద పడి శబ్దం చేస్తోంది
రోడ్డు మీద వంతెనలా వర్షం నది
ఎక్కడున్నా ఎలా ఉన్నా ఇంటి సముద్రానికి
కాళ్ల నది తీసుకుపోతోంది

నిశ్శబ్దంగా నిజాల్ని దాస్తూ
బాధల్ని తెలియనీయకుండా
వర్షంతో బాటు ఏడుస్తూనే ఉంది ప్రకృతి

గాలి, చెట్లు
ఒకదాన్నొకటి హత్తుకుని ఓదార్చుకుంటున్నాయి

ఎన్ని వసంతాలు చూడటానికి పుట్టానో
పుట్టినచోటే చావటానికి నేను చెట్టునికాదు

భాగ్యం కొద్దీ
నేనెటునుండి ఎటుపోయినా
చూస్తున్న కొద్దీ లెక్కలేనన్ని అద్భుతాలు
నా ధన్యవాదాలు నన్ను విముక్తున్ని చేస్తాయా

# దిద్దుకుంటూనే ఉన్నా...

నేనొక చిత్తుప్రతిని
అందులో కనిపించిన తప్పుల్ని దిద్దుకుని
మేలుప్రతితోనే బయటకొస్తాను

అయినా నన్ను చదివే కళ్లు
నాకు కనిపించకుండా పోయిన తప్పుల్ని
ఎత్తి చూపిస్తాయి

వాటిని కూడా సరిచేసుకుని
రోజునంతా తాగి తిరిగొస్తాను

మేలుప్రతిగా ఎంత మారుంటానోనని
నిద్రపోయేముందు మరోమారు చూసుకుంటే
కొత్త తప్పులెలా చేరుంటాయో
మళ్లీ మరో చిత్తుప్రతిగానే కనిపిస్తాను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Akashayanam**

* * *